
# నిర్వహణ ఎలా?



**మోపాడు-నవభూమి:** సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణ జలవనరుల శాఖ అధికారులకు సమస్యగా మారింది. త్వరలో నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉండగా ఒక్క పైసా కూడా ప్రభుత్వం నుంచి విడుదల కాలేదు. స్థానికంగా జలవనరుల శాఖ పరిధిలో నిధులు అందుబాటులో లేవు. ఈ పరిస్థితుల్లో ఎన్నికల నిర్వహణ ఎలా అన్నది అర్థంకాక అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఈ ఎన్నికలను రెవెన్యూ, జలవనరుల శాఖ భాగస్వామ్యంతో నిర్వహించాలి. అయితే సాగునీటి సంఘాలు, వాటి పరిధిలోని నీటి వనరులు, ఆస్తులు అన్నీ జలవనరుల శాఖకు చెందినవే కాగా కేవలం ఎన్నికల ప్రక్రియ వరకే రెవెన్యూ శాఖ భాగస్వామ్యం ఉం టుంది. దీంతో ఆ ప్రక్రియ అంతా జలవనరుల శాఖ అధికారులే చూడాల్సి ఉంది. నిధులు అందుబా టులో లేకపోవడమే కాక సిబ్బంది కొరత తీవ్రంగా ఉండటంతో ఆ శాఖ అధికారులు ఆందోళన చెందుతున్నారు. 1.10లక్షల మంది ఓటర్లు జిల్లాలో మొత్తం 342 సాగునీటి వినియోగదారుల సంఘాలు (డబ్ల్యూయూఏ), పది డిస్ట్రిబ్యూటరీ కమిటీ(డీసీ)లు ఉన్నాయి. భారీ నీటిపారుదల విభాగంలో ఎన్నెస్పీ ఆయకట్టు ఉండగా ఆ పరిధిలో 88 డబ్ల్యూయూఏలు, 10 డీసీలు, మధ్యతరహా వనరుల పరిధిలో 14 డబ్ల్యూయూఏలు, కంభం చెరువు, మోపాడు రిజర్వాయర్, పీబీ ఆనకట్టకు ప్రాజెక్టు కమి టీలు, అలాగే చిన్ననీటి వనరుల విభాగంలో 240 చెరువులకు డబ్ల్యూయూఏలు ఉన్నాయి. వాటి పరిధిలో సుమారు లక్షా 10వేల మంది ఓటర్లుగా ఉన్నారు. తొలుత డబ్ల్యూయూఏ ఎన్నిక జరుగుతుంది. ఎన్నెస్పీలో అయితే ఒక్కో మేజర్ కింద ఉండే డబ్ల్యూయూఏ పరిధిలో 12 మంది ప్రాదేశిక సభ్యుల(టీసీల)ను, ఇతర వన రుల కింద ఎనిమిది మంది టీసీలను ఎన్నుకోవాలి. టీసీల నుంచి ఒక చైర్మన్, మరొక వైస్ చైర్మన్ ఎన్నిక జరుగుతుంది. డబ్ల్యూ యూఏ చైర్మన్ నుంచి ఒకరిని ఎన్నెస్పీలో డీసీ అధ్యక్షునిగా, మధ్యతరహా అయితే ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌గా ఎన్నుకుంటారు. నిధులపై స్పష్టత కరువు నిబంధనల ప్రకారం ఒక్కో డబ్ల్యూయూఏకి ఒక మండల స్థాయి గజిటెడ్ అధికారి ఎన్నికల అధికారిగా, మరొక అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారితోపాటు ఒక్కో టీసీకి ఇద్దరేసి సిబ్బందిని నియమిస్తారు. అలా జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల కోసం వందలాది మంది ఉద్యోగుల సేవలు అవసరం. ఇక ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల స్వీకరణ, అవసర మైతే పోలింగ్ కోసం ఒక్కో సంఘానికి ఒకచోట కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. ఇలా పోలింగ్ ఏర్పాట్లు, సిబ్బంది నియామకం, శిక్షణ, పోలింగ్ సామగ్రి వంటి ఖర్చులకు లక్షలాది రూపాయలు అవసరమవుతుంది. పోలింగ్ నిర్వహణకు అటు సిబ్బందికి, ఇటు ఓటర్లకు ఏర్పాట్లు చేయాలి. అయితే ప్రభుత్వం ఇంతవరకు ఎన్నికల నిర్వహణ కోసం నిధులు ఇవ్వకపోగా, ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై కూడా స్పష్టత ఇవ్వకపోడంతో ఇరిగేషన్ అధికారులు అయోమయంలో పడ్డారు. ఎన్నికలు మరోసారి వాయిదా సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు ముచ్చటగా మూడోసారి వాయిదా పడ్డాయి. తాజా షెడ్యూల్ ప్రకారం ఈనెల 5వతే దీన ఎన్నికలకు స్థానికంగా అధికారులు నోటిఫికేషన్ ఇచ్చి 8న డబ్ల్యూయూ ఏలకు, 11న డీసీలకు ఎన్నికలను నిర్వహించాలి. ఆ మేరకు సంబంధిత అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. అయితే తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు ఎన్నికల నోటిఫి కేషన్ నిలిపివేయాలని మంగళవారం రాత్రి ప్రభుత్వం నుంచి కలెక్టర్‌కు సమాచారం అందింది. దీంతో ఇప్పటివరకు చేసిన ప్రక్రియను అధికారు లు తాత్కాలికంగా ఆపేశారు. కాగా కూటమి ప్రభుత్వం వచ్చి నీటి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించాక ఇలా వాయిదా పడ టం ఇది మూడోసారి. తొలుత ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ ఇచ్చినప్పుడు బుడమేరు వరద పోటెత్తి విజయవాడ మునిగిపోవడం, ఇతర ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు, వరదలతో అప్పట్లో ఎన్నికలు వాయిదా పడ్డాయి. రెండోసారి షెడ్యూల్‌ను ఇచ్చినప్పుడు అసెంబ్లీ సమావేశాలు జరు గుతున్నాయి. ఈనేపథ్యంలో కీలకమైన ఈ ఎన్నికలపై ఎమ్మెల్యేలు దృష్టి సారించే అవకాశం ఉండదని భావించి వాయిదా వేశారు. మూడోసారి షెడ్యూల్‌ను ప్రకటించారు. ఆప్రకారం ఈనెల 5న నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉండగా మరోసారి వాయిదా వేస్తున్నట్లు మంగళవారం రాత్రి అధికారులకు సమాచారం అందింది. ప్రస్తుతం కూడా రాష్ట్రవ్యాప్తంగా భారీవర్షాలు కురుస్తుండటంతో ముందస్తు జాగ్రత్తగా ఎన్నికలను వాయిదా వేసినట్లు తెలుస్తోంది.





నవభూమి
జిల్లా అనుబంధం
05 డిసెంబర్,2024 గురువారం | పేజీలు:5
www.epaper.navabhoomi.in



## 7న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

# బాపట్లకు రాక



జిల్లా కలెక్టర్ వెంకట మురళి

**బాపట్ల-నవభూమి:** మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్‌లో హాజరయ్యేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 7వ తేదీన బాపట్ల జిల్లాకు రానున్నారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.స్థానిక కలెక్టరేట్‌లోని న్యూ విసి హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి బాపట్ల జిల్లాలో ప్రారంభిస్తారని కలెక్టర్ చెప్పారు.ఈ కార్యక్రమాన్ని మొట్టమొదటిసారిగా బాపట్లలో నిర్వహించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలోనూ ఈ సమావేశాలు జరుగుతాయన్నారు.విద్యార్థుల సమగ్ర ప్రగతి పత్రాలపై విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చిస్తారన్నారు.తద్వారా విద్యార్థుల హాజరు, విద్యా సంవత్సరంలో వారి పురోగతి, విద్యార్థుల ప్రవర్తన,నైతికత, నైపుణ్యాలు,క్రమశిక్షణ,ఇంట్లో పాఠశాలలో వ్యవహరించే తీరుపై తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఒకరికొకరు చర్చించుకునే గొప్ప అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.తద్వారా విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చే అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు.బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఆరు నుంచి పదో తరగతి వరకు విద్యనభ్యసించే విద్యార్థులు 919 మంది ఉన్నారన్నారు.కేవలం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు,ఎంపిక చేసిన పూర్వ విద్యార్థులు మాత్రమే ఈ కార్యక్రమానికి హాజరవుతారని స్పష్టం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడతారని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు.అర్థాంతరంగా నిలిచిన పాఠశాల భవన నిర్మాణాలను మొదట సీఎం పరిశీలిస్తారన్నారు.పాఠశాలలోని విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో సీఎం మాట్లాడతారన్నారు.పాఠశాల ప్రాంగణంలోని తరగతి గదుల మధ్య మధ్యాహ్నం భోజనాన్ని విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి భోజనం చేస్తారన్నారు.తల్లుల రంగవల్లులు,విద్యార్థుల తండ్రులకు నిర్వహించే టగ్గాఫ్ వార్ పోటీలలో పాల్గొంటారన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన, విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమావేశంలో హాజరయ్యే ప్రతి కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం అవుతాయన్నారు.మీడియా ప్రతినిధులు పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.ముఖ్యంగా హెలిప్యాడ్ వద్ద,బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఉంటుందన్నారు.బాపట్లలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు చోటు లేకుండా ముందస్తు భద్రత చర్యలు తీసుకుంటున్నామన్నారు.పాఠశాల విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమావేశాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమావేశానికి హాజరయ్యే వారికి మాత్రమే ఆహ్వాన పత్రాలు అందజేస్తామన్నారు.పాఠశాల ప్రవేశ ద్వారం నుంచి వచ్చేవారిని క్షుణ్ణంగా తనిఖీ చేస్తామన్నారు.ప్రభుత్వం నుండి ఆహ్వాన పత్రాలు, పాసులు ఉన్నవారిని మాత్రమే సభా ప్రాంగణంలోకి అనుమతిస్తామన్నారు.ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు.సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు,ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు.మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ కొరకు జిల్లాకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయాలని జిల్లా సమాచార,పౌర సంబంధాలశాఖ సహాయ సంచాలకులు కె.సుభాషిణి కోరారు.మీడియా ప్రతినిధులు అన్ని విధాలుగా సహకరించాలన్నారు.ఈ సమావేశంలో బాపట్ల డిఎస్పి రామాంజనేయులు పాల్గొన్నారు.

# ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ ముద్రగడ భరత్ జన్మదిన వేడుకలు

## దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్ భరత్ జన్మదిన వేడుక





**దెందులూరు డిసెంబర్ 4 నవభూమి** నీతి నిజాయితీ క్రమశిక్షణ. వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతూ ప్రజా వ్యతిరేక విధానాలు ప్రభుత్వానికి తెలియపరుస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేసే జర్నలిస్టు వృత్తి ఎంతో పవిత్రమైనదని దానికి సార్ధకత చేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ భరత్ నేటి జర్నలిస్టులకు ఆదర్శమని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఏలూరులోని గరుడ(భరత్ )కార్యాలయంలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్ ముద్రగడ భరత్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చింతమనేని ప్రభాకర్ భరత్ కు పుట్టినరోజు ( జన్మదిన) శుభాకాంక్షలు తెలిపి వేడుకలు తెలిపారు. ఈ సందర్భంగా దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు. లావేటి శ్రీనివాసరావు. తాతా సత్యనారాయణ బొప్పన సుదా తో పాటు నాలుగు మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు టిడిపి నాయకులు జనసేన.భాజాపా. అధికారులు మరియు పలువురు మీడియా సంఘం నాయకులు జర్నలిస్టులు భారత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# రైతుల అభివృద్ధి సంక్షేమానికి టిడిపి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది



**దెందులూరు.డిసెంబరు 4 నవభూమి** తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధి సంక్షేమానికి పూర్తిస్థాయిలో పనిచేస్తుందని వరి ధాన్యం ప్రభుత్వానికి అమ్మిన 48 గంటల్లోపుగానే ప్రభుత్వం రైతు ఖాతాలో నేరుగా నగదు జమ చేసి తీరుతుందని దెందులూరు నియోజకవర్గం . దెందులూరు మాజీ దేవాలయ దేవస్థానం చైర్మన్ గారపాటి కొండయ్య చౌదరి అన్నారు. మంగళవారం దెందులూరులో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, దెందులూరు మండల తెలుగు రైతు అధ్యక్షులు, కూచిపూడి రాంబాబు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలుతెలిపారు. అనంతరం టిడిపి కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలపై మాట్లాడారు ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇప్పిలి వెంకటేశ్వరరావు. పలువురు టిడిపి నేతలు ఉన్నారు

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ వేడుకలు

- మాజీ సర్పంచ్ ముమ్మడి మోహన్ రావు. మండల పార్టీ కార్యదర్శి సత్యనారాయణ
- అంగన్వాడి కేంద్రాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి






**దెందులూరు డిసెంబర్ 4 నవభూమి** గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాదిరిగా కాకుండా తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్య అందిస్తూ గర్భిణీలు బాలింతలకు పూర్తిస్థాయిలో పౌష్టికాహారాన్ని అందిస్తూ పాలు గుడ్డు వైద్య సేవలు అందిస్తున్నామని దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ. చల్ల చింతలపూడి గ్రామ మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు అన్నారు. చల్ల చింతలపూడి శివారు తిమ్మన్నగూడెం గ్రామంలో అంగన్వాడీ సెంటర్ కోడ్ నెంబర్ 189 ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్ తులసమ్మ ఆధ్వర్యంలో పోషణ వేడుకలు కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్ల చింతలపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమన రాము గౌడ్. టిడిపి నాయకులు యర్రంశెట్టి నాగరాజు. నాగన్న బోయిన శ్రీనివాసరావు. మోదుగుమూడి రాంబాబు. మోదుగు మూడి వెంకటరాజు. తూంపాటి ఆంజనేయులు. పుసులూరి ప్రసాద్. పుసులూరి యుగంధర్. తెలుగుదేశం పార్టీ నాయకులు తిమ్మనగూడెం జాతీయ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ నర్రావుల సత్యనారాయణ. తదితరులు ఉన్నారు

## 14 ఏళ్లుగా అభివృద్ధికి

# నోచుకోని బాపట్ల

### మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి




**బాపట్ల –నవభూమి:** బాపట్ల నియోజకవర్గంలో అభివృద్ధి జరిగి 14 ఏళ్లు అవుతుందని మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పటేల్‌నగర్ ఆయన కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాదె మాట్లాడుతూ రాజకీయాలలో ప్రవేశించిన నాటి నుంచి గ్రామాలు పట్టణాల అభివృద్ధిపైనే ప్రధానంగా దృష్టి పెట్టానని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఐదుసార్లు గెలిచానని మంత్రిగా రెండుసార్లు పదవి స్వీకరించానని తాను పనిచేసిన సమయంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి తప్ప నేటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో బాపట్ల పట్టణంలో జరిగిన అభివృద్ధి చాలా తక్కువగా ఉందన్నారు. పర్చూరు ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో పేదలకు ఐదు సెంట్లు ఇళ్ల స్థలాలు,ప్రైమరీ హెల్త్ సెంటర్లు,గ్రామాలకు రోడ్ల విస్తరణ పనులు స్వార్థం లేకుండా చేశానన్నారు. 2004 సంవత్సరంలో బాపట్ల ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలు అవకాశం కల్పించారన్నారు. బాపట్ల మండలం,కర్లపాలెం మండలం,ప్రాంతంలో 2200 మంది రైతులకి ఉచితంగా కరెంటు కనెక్షన్స్ ఇప్పించానన్నారు. తాను మంత్రిగా పనిచేసిన సమయంలో నియోజకవర్గంలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌కి నిధులు తెచ్చి ప్రారంభించామన్నారు. మరుప్రోలువారిపాలెం,పాండురంగాపురం,యాజలి బండ్లమ్మ లిఫ్ట్ ఇరిగేషన్ తాను పనిచేసిన సమయంలోనే పూర్తి చేశానన్నారు. చందోలు, వెదుళ్ళపల్లి,అప్పికట్ల,గ్రామాలలో ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌ను ఏర్పాటు చేశానన్నారు. ఖాజీపాలెం,కంకటపాలెం,గణపవరం గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఒక్కో గ్రామానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి రూ. 250 కోట్లతో అభివృద్ధి చేశానన్నారు. పట్టణంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని కేంద్రంతో మాట్లాడి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి సిమెంట్ రోడ్లు వేయించానన్నారు. ప్రస్తుతం బాపట్ల రూరల్ గ్రామాలు మంచినీటి వసతి లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొత్తగా ఎమ్మెల్యేగా గెలిచిన వేగేశన నరేంద్ర వర్మకి గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. అసైన్ ల్యాండ్లు కౌలుకి తీసుకొని 40 నుంచి 50 అడుగుల వరకు ఇసుక అక్రమ త్రవ్వకాలు చేస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ప్రతిపక్ష పార్టీ నాయకులు అందరు వైసిపి ప్రభుత్వంపై ప్రతిరోజు మాట్లాడిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్‌డూడిని కోరినట్లు తెలిపారు. కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అక్రమ తవ్వకాలపై నియంత్రణ చేయలేదన్నారు. మెడికల్ కాలేజీ పనులు పూర్తిగా నిలిపి వేశారన్నారు. స్థానిక ఎమ్మెల్యే పూర్తి స్థాయి చర్యలు చేపట్టి ఇసుక అక్రమ తవ్వకాలను ఆపివేయాలన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోవతోటి విజయ్ పాల్గొన్నారు.

# దెందులూరులో అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన సెక్టార్ సూపర్వైజర్ చిట్టమ్మ

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**దెందులూరు నవంబర్ 4 నవభూమి** అంగన్వాడీ టీచర్లు. సహాయకులు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సమయానికి అంగన్వాడీ కేంద్రాలను తీసి చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పుతూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ మంచి పౌష్టికాహారాన్ని అందిస్తూ ఆటపాటలతో కూడిన విద్యను పిల్లలకు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని దెందులూరు అంగనవాడి సెక్టార్ సూపర్వైజర్ చిట్టమ్మ అన్నారు. మంగళవారం నియోజకవర్గ ముఖ్యమైన దెందులూరు గ్రామంలో అంగన్వాడి కేంద్రం కోడ్ నెంబర్ 114 ను అంగన్వాడి సెక్టర్ సూపర్వైజర్ చిట్టెమ్మ పరిశీలించారు. చిన్నారులను ప్రశ్నించారు వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం చిట్టెమ్మ టీచర్ విజయలక్ష్మిని వివరాలు అడిగి తెలుసుకున్నారు విద్యార్థుల హాజరు ను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అ రికార్డులను సక్రమంగా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అన్నారు. అనంతరం దెందులూరు లోని మిగిలిన అంగన్వాడీ కేంద్రాలను చిట్టెమ్మ పరిశీలించారు అంగన్వాడీలు టీచర్లు రంగమ్మ. లక్ష్మి. తదితరులు ఉన్నారు

# టెక్నాలజీ పెరడం వల్ల ఎన్నో ప్రయోజనాలు

## జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం డిసెంబర్ 04 నవభూమి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, సాంకేతిక విద్యా శాఖ, అనంతపురము వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు రెండు రోజులపాటు నిర్వహించనున్న రీజనల్ పాలిటెక్ ఫెస్ట్-2024 కార్యక్రమ ప్రారంభోత్సవానికి ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ హాజరై జ్యోతి ప్రజ్వలనతో లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, ఇప్పుడు ప్రపంచంలో ట్రెండింగ్ ఉన్నది టెక్నాలజీ అని, అది 5%+% సేవల మొదలు, వైద్య రంగంలో రోబోటిక్ సర్జరీలు, సముద్రం లో ఉండే సబ్ మెరైన్ నుండి, వేరే గ్రహాలకు వెళ్ళే స్పేస్ షిప్ లు, హెయిర్ ట్రాన్స్ ప్లాంట్ నుండి, హార్ట్ ట్రాన్స్ ప్లాంట్ వరకు ఇలా ప్రతి రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయి అంతేకాకుండా, ప్రపంచాన్ని అరచేతిలో చూడగలుగుతున్నాం. దీనికి కారణం ఆ టెక్నాలజీ వెనుక ఉన్న ఎందరో టెక్నో గ్రాడ్యుయేట్స్ కృషి, మేధా శక్తి, సృజనాత్మకత అని కొనియాడారు. ఇలాంటి ఫెస్ట్ ల వలన కొత్త కొత్త ఆవిష్కరణలు వెలుగులోనికి వచ్చి సమాజానికి ఉపయోగపడడమే కాకుండా, జిల్లాకు, రాష్టానికి మంచి పేరు తీసుకువస్తాయని, విద్యార్థులు ప్రతి ఒక్కరు వారిలోని కొత్త ఆలోచనలను ఇలాంటి కార్యక్రమాల ద్వారా వెలికితీసి, వారి ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఆర్జేడీ,ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## 900 ఏళ్ల పల్నాడు వీరుల చరిత్ర

# రాష్ట్రానికే గర్వకారణం

- యుద్ధ వీరులకు పూజించే సంప్రదాయం కారంపూడిలో ఉంది: మంత్రి గొట్టిపాటి రవికుమార్
- వీరులచరిత్రను భావితరాలకు తెలియజేయాలి
- పల్నాడుప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధిచేయాలి





**కారంపూడి , డిసెంబర్ 4 (నవభూమి)** 900 సంవత్సరాలపై బడిన పల్నాడు యుద్ధ వీరుల చరిత్ర రాష్ట్రానికే గర్వ కారణమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. పల్నాడు జిల్లా కారంపూడిలో బుధవారం పల్నాటి యుద్ధ వీరుల ఆరోధనాత్సవాల్లో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డితో పాటు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుద్ధ వీరులకు మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పల్నాటి యుద్ధంలో ఉపయోగించిన ఆయుధాలను ఈ సందర్భంగా మంత్రి పరిశీలించారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ మీడియాతో మాట్లాడుతూ తొమ్మిది శతాబ్దాలపైగా చరిత్ర కలిగన పల్నాడు యుద్ధ వీరుల విశేషాలను ముందు తరాలకు తెలియచేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాష్ట్రానికే గర్వకారణమైన పల్నాటి యుద్ధ వీరుల చరిత్రను దేశవ్యాప్తంగా ప్రాచుర్యం కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు.గ్రీస్ వీరులకు సమానంగా పల్నాడు యుద్ధ వీరులు యుద్ధ వీరులను పూజించే సంప్రదాయం ప్రపంచంలో ఒక్క గ్రీస్ దేశంలోనే ఉండేదని... గ్రీస్ వీరుల ధైర్య, సాహసాలకు, యుద్ధ రీతులకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రఖ్యాతలు ఉన్నాయని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అదే విధంగా గ్రీస్ తరువాత యుద్ధ వీరులను పూజించే సంప్రదాయం ఆంధ్రప్రదేశ్ లోని... పల్నాడు జిల్లా కారంపూడిలోనే ఉండటం ఎంతో గొప్ప విషయం అన్నారు. అప్పట్లోనే పల్నాడు ప్రాంతంలో బ్రహ్మానాయుడు ఆధ్వర్యంలో ఎస్సీ, బీసీ, మైనారిటీ వర్గాలను కలుపుతూ చాపకూడు కార్యక్రమాలు నిర్వహించే వారని తెలిపారు. కులమాతాలకు అతీతంగా సర్వమత సమానత్వం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం చారిత్రాత్మకం అని మంత్రి కొనియాడారు. అదే విధంగా పల్నాడు ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా కూడా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. వచ్చే ఏడాది నుంచి యుద్ధ వీరుల ఆరాధనోత్సవాలకు పర్యాటకులను మరింతగా ఆకర్షించే విధంగా కార్యక్రమాలను నిర్వహించేందుకు పర్యాటక





మంత్రితో కూడా చర్చిస్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

# శ్రీ వెంకటేశ్వర కంటి వైద్యశాల ఉచిత వైద్య శిబిరం

- శిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు డాక్టర్.నాగ వంశీకృష్ణ
- ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**ఎమ్మిగనూరు,డిసెంబర్ 04 (నవభూమి)న్యూస్:** ఎమ్మిగనూరు పట్టణ కేంద్రంలోని వీవర్స్ కాలనీలో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర కంటి వైద్యశాల రెండవ వార్షికోత్సవం సందర్భంగా డాక్టర్.నాగ వంశీకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఉచిత ఒపి కి అనూహ్య స్పందన వచ్చింది.ఈ శిబిరానికి దాదాపు 150 మంది కి పైగానే రోగులకు కంటి పరీక్షలు చేయగా వారిలో 30 మంది కి పైగా కంటిశుక్లం మరియు 12 మంది టీరీజియం ఉన్నట్లు గుర్తుంచి వీరికి తక్కువ ధరలో ఆపరేషన్ లు చేస్తారు.ఈ సందర్భంగా డాక్టర్.నాగవంశకృష్ణ మాట్లాడుతూ కంటి హాస్పిటల్ కు ఏర్పాటు చేసిన రెండవ సంవత్సర కాలంలోని మంచి ఆదరణ లభించిందని సేవా దృక్పథంతో ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి వివిధ రకాల టెస్టులను ఉచితంగానే నిర్వహిస్తమని ఆసుపత్రి ద్వారా మరింత సేవలందించేందుకు ప్రయత్నిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కర్ణుడుకు జిల్లా కలెక్టర్ అవార్డు అందజేత



**దెందులూరు.డిసెంబర్ 4** విభిన్న ప్రతిభావంతుల సాధికారతకై విశిష్ట సేవలందిస్తున్న కొవ్వలి ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వారు కర్ణుడు కు జిల్లా కలెక్టర్ వేట్రి సెల్వి అవార్డును ప్రధానం చేశారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని కొవ్వలి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కు జిల్లా కలెక్టర్ అవార్డును ప్రశంస పత్రాన్ని అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ నెంబర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ సంక్షేమ శాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ రామకుమార్ అధికారులు ఉన్నారు

# ఆధ్యాత్మి సేవలో పదేశకులు సేవలు ప్రశంసనీయం




**దెందులూరు.డిసెంబరు 4 నవభూమి** ఆర్.సి.యం చర్చిల్లో ఉపదేశకులు సేవలు ప్రశంసనీయమని ఉపదేశకుల డైరెక్టర్ ఫాదర్ బాబు జార్జ్ అన్నారు. బుద్ధ వారం  ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావు ఆధ్వర్యంలో నిర్మలగిరిలో ఉపదేశకుల సమావేశం జరిగింది సమావేశంలో డైరెక్టర్ ఫాదర్ బాబు జార్జి మాట్లాడుతూ అందరూ ఐక్యతతో సంస్థ లక్ష్యాలు సాధన దిశగా సేవలందించాలన్నారు అనంతరం నాగుల దేవునిపాడు విచారణ ఉపదేశికులు నార్లపాటి మల్లి దాసు విజయ్ విక్టర్ ఆయనను ఘనంగా సత్కరించారు

# పంచాయతీ కార్యదర్శులకు పనిభారం తగ్గించాలంటూ ఎంపీడీవోకు వినతి

**దెందులూరు నవంబర్ 4 నవభూమి** పంచాయతీ కార్యదర్శులకు పనిభారం తగ్గించాలని, గ్రామపంచాయతీ విధులు కాని పనులు పంచాయతీ కార్యదర్శుల కు చెప్పవద్దని కోరుతూ పెదపాడు ఎంపిడిఓ కి  పెదపాడు మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఈవోలు, పెదపాడు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




# రెవిన్యూ గ్రామ సదస్సులను వినియోగించుకోవాలి

## తాసిల్దార్ జి.వి సుబ్బారెడ్డి



**కొరిసపాడు, డిసెంబర్ 4 (నవభూమి)** కొరిశపాడు మండలం లో ఈనెల 6వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రెవెన్యూ గ్రామ సదస్సులు జరుగుతాయని తాసిల్దార్ జి.వి సుబ్బారెడ్డి బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. భూ సమస్యలు ఉన్న రైతులు తప్పనిసరిగా ఈ గ్రామ సదస్సులను వినియోగించుకోవాలని ఆయన కోరారు. గ్రామ సదస్సులో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని తాసిల్దార్ సుబ్బారెడ్డి తెలియజేశారు.6 వ తేదీన బొడ్డువానిపాలెం, 10 న తిమ్మన్నపాలెం, 13 తమ్మవరం, 17 మేదరమెట్ల, 21 రావినూతల, 23 పమిడిపాడు, 27 దైవాల రావూరు, 31 అనమనమూరు, 2 వ తేదీ కొరిశపాడు, 4 గుడిపాడు, 7 మేదరమెట్ల, 8 ప్రాసంగులపాడు, రాచపూడి గ్రామాలలో గ్రామ సదస్సులు జరుగుతాయని తాసిల్దార్ పేర్కొన్నారు.

# పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎంఈఓ సుధాకర్



**అద్దంకి, డిసెంబర్ 4 (నవభూమి)** అద్దంకి పట్టణంలోని 13 పాఠశాలల్లో బుధవారం పాఠశాల పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షన్ జాతీయ సర్వే కార్యక్రమంలో భాగంగా 3,6,9 తరగతుల విద్యార్థులకు న్యాస్ పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుధాకర్ పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొత్తం 360 మంది విద్యార్థులకు గాను 350 మంది విద్యార్థులు హాజరైనట్లు చెప్పారు.13 పాఠశాలలో ఫీల్డ్ ఇన్విస్టిగేటర్ లు మరియు పరిశీలకులు సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులలో సామర్థ్యాలను గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పరీక్షను నిర్వహించినట్లు సుధాకర్ తెలియజేశారు.

# సంతూర్ స్కాలర్ షిప్ సాధించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు

**మాడుగుల డిసెంబర్ 4 నవభూమి** మండల కేంద్రం మాడుగుల లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు సంతూర్ స్కాలర్ షిప్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. సీ.వీ.ఎస్ ఎస్ శాస్త్రి బుధవారం తెలిపారు. విప్రో ఎంటర్ప్రైజేస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రముఖ సంస్థ బాలికల ఉన్నత చదువులకు ఆర్థిక పరమైన ఆటంకాలు ఎదురవకుండా ఉండేందుకు సంతూర్ స్కాలర్ షిప్ ఏర్పాటు చేసింది అని అన్నారు.ఈ స్కాలర్ షిప్ లో 8 మంది విద్యార్థినులు స్కాలర్ షిప్ సాడినిచినట్లు ఆయన తెలిపారు.వీరికి ఏడాది కి 24 వేల రూపాయలు పొందుతారని తెలిపారు.ఈ కార్యక్రమం లో కళాశాల లెక్చరర్స్ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రధాన మంత్రి పంటల భీమా పథకాన్ని సద్వినియోగ పరచుకోండి: ఎం.వాసుదేవరావు




**మాడుగుల డిసెంబర్ 4 నవభూమి** మండలం లోని పోతనపూడి అగ్రహారం , వీరవల్లి అగ్రహారం గ్రామాల్లో బుధవారం మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు ఆధ్వర్యం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పంట పొలాలను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ప్రధాన మంత్రి పంటల భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే రభి సీజన్ లో రైతు వేసే ప్రతి పంటకు భీమా చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఉద్యోగుస్తుల సమస్యలు పరిష్కారం కావాలంటే.. ఎస్‌సిఆర్ఎంయు తోనే సాధ్యం

## జండా గుర్తుకే ఓటు వేయండి.. సమస్యల పరిష్కారానికి ఎస్‌సి ఆర్ఎంయుకి చోటివ్వండి

## ఎస్‌సి ఆర్ఎంయు బిట్రగుంట బ్రాంచి సెక్రటరీ కామ్రేడ్ సిహెచ్ వెంకటేశ్వర్లు

**బిట్రగుంట,డిసెంబర్ 4, (నవభూమి)::** దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే ఉద్యోగుస్తులు విధి నిర్వహణలో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని.. ఆ సమస్యలని పరిష్కారం కావాలంటే కేవలం సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ తోనే సాధ్యమని.. రైల్వే ఉద్యోగుస్తులందరూ ఓటు వేసే సమయంలో ఒక్క క్షణం ఆలోచించి సరైన నిర్ణయం తీసుకొని.. మీ అమూల్యమైన ఓటును సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ జెండా గుర్తుకు ఓటు వేసి.. సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ,ఏఐఆర్ఎఫ్ ట్రెజరర్ కామ్రేడ్ సిహెచ్ శంకరరావుకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బిట్రగుంట బ్రాంచి సెక్రటరీ కామ్రేడ్ సిహెచ్ వెంకటేశ్వర్లు కోరారు.దేశవ్యాప్తంగా రైల్వే ఉద్యోగుస్తులకు జరుగుతున్న పలు యూనియన్ ల ఎన్నికల్లో భాగంగా బిట్రగుంట బ్రాంచ్లో రైల్వే ఉద్యోగస్తులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బిట్రగుంట బ్రాంచి సెక్రటరీ కామ్రేడ్ సిహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే ఉద్యోగులకు ఏ సమస్య వచ్చి అండగా ఉంటూ.. సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఏకైక యూనియన్ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ తెలియజేశారు.డిసెంబర్ 4,5,6 తేదీలలో దేశవ్యాప్తంగా పలు రైల్వే బ్రాంచ్ లలో  ఎన్నికలు జరుగుతున్నాయని.. రైల్వే ఉద్యోగుస్తులందరూ ఓటు వేసేటప్పుడు సరైన నిర్ణయం తీసుకొని.. జెండా గుర్తుకు ఓటేసి.. సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ కు చోటిస్తే.. ఉద్యోగుస్తుల పలు సమస్యల పరిష్కారానికి యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బిట్రగుంట బ్రాంచి యూనియన్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# అపార్ విషయంలో విద్యార్థులు, తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టవద్దు

## అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరిక

## ఇప్పటికే సమస్యను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లామన్న దగ్గుపాటి



**అనంతపురం డిసెంబర్ 04 నవభూమి** అపార్ అప్డేషన్ ప్రక్రియలో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎదురవుతున్న ఇబ్బందులపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పందించారు. నగర పరిధిలోని విద్యార్థులకు అపార్ కార్డు కష్టాలు రోజు రోజుకీ ఎక్కువౌతున్నాయి. ఆధార్‌లో తప్పు లు, డేటాఫ్ బర్త్, పేర్లు, అడ్రస్ మార్పు వంటి సమస్యలు అపార్ కార్డు నమోదుకు అడ్డంకిగా మారింది. దీంతో వీటిని సరిచేసుకునేందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇబ్బందుల మీద ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందించారు. నగరపాలక సంస్థ కార్యాలయంతో పాటు ఆధార్ కేంద్రాలు, పోస్టాఫీసుల వద్ద పెద్ద ఎత్తున జనం బారు తీరి కనిపిస్తుడంతో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులు ఇబ్బందులు పడకుండా ఎక్కువ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజల్ని గందరగోళానికి గురి చేయకుండా సహకరించాలన్నారు. కొన్ని చోట్ల డబ్బు ఎక్కువ వసూళ్లు చేస్తున్నారని.. మరికొన్ని చోట్ల కృత్రిమ డిమాండ్ ఏర్పరిచి వసూళ్లు చేస్తున్నట్టు తెలుస్తోందని..ఇలాంటి వాటిపై కచ్చితంగా చర్యలు ఉంటాయన్నారు. ప్రజలపై భారం పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యాశాఖ ఇచ్చిన నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. అపార్ అప్డేషన్ కోసం పడుతున్న ఇబ్బందుల్ని విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి ఇప్పటికే తీసుకెళ్లామన్నారు. అపార్ అప్డేషన్ లో నెలకొన్న సమస్యలను, ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించే విధంగా మంత్రి నారా లోకేష్ ఆదేశాలిస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు.

# మాదిగ,మాల,లీడ్ క్యాప్ కార్పొరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను వెంటనే మంజూరుచేయాలి

## దళిత సేన డిమాండ్

**దెందులూరు .నవంబర్ 4 నవభూమి** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణం బి.వి.ఆర్ కళావేదికలో దళిత సేన పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు చీలి మోహనరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన దళిత సేన మీడియా సమావేశంలో దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కొత్తగా మాదిగ, మాల , లీడ్ క్యాప్ కార్పొరేషన్లకుకొత్తగాచైర్మన్ లను నియమించడం చాలా శుభ పరిణామం అని పేర్కొన్నారు కానీ ఈ కార్పొరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ నిధులు ద్వారా సబ్సిడీ రుణాలను మంజూరు చేస్తే మాదిగ, మాల ,మరియు చర్మకారులు ఆర్థికంగా అభివృద్ధి చేయటానికి దోహదపడుతుందని రవి ప్రకాష్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో దళిత సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకర్లమూడి వెంకటరావు తాడేపల్లిగూడెం మండల ఉపాధ్యక్షులు కిలాడీ రవి కడియద్ద గ్రామ అధ్యక్షులు గడ్డంసుందర్రావు రామన్నగూడెం గ్రామ అధ్యక్షులు మర్లపూడి శ్రీనివాసరావు మరియు రామకృష్ణ శంకరయ్య పాల్గొన్నారు





# సత్యవరం గ్రామంలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం




**మాడుగుల డిసెంబర్ 4 నవభూమి** మండలం లోని సత్యవరం , ఎం.కృష్ణాపురం గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయ అధికారి ఎమ్.వాసుదేవరావు ఆవర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురిసిన వర్షాలకు తడిచిన వరి పంట పై 5 శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేయాలి అని అన్నారు.ఇలా ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయడం ద్వారా గింజ మొలకెత్తకుండా , రంగు మారకుండా ఉంటుందని ఆయన తెలిపారు.అలాగే ఒరిగిన పంట చేనులో నాలుగైదు దుబ్బులు కలిపి ఒరిగిన పంట ను నిలబెట్టుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రైతులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 6 నుంచి రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాం

## మంత్రి అనగాని సత్యప్రసాద్

**బాపట్ల –నవభూమి :** రెవిన్యూ సదస్సులు డిసెంబర్ 6వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్ర రాజధాని నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు.ప్రతి రెవిన్యూ గ్రామంలో సదస్సులు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి చెప్పారు. సదస్సులపై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు. ఈ సదస్సుల ద్వారా ప్రజల సమస్యలకు పూర్తిగా పరిష్కారం దొరకాలన్నారు. గ్రామాల వారీగా తహసిల్దార్లు షెడ్యూల్ ప్రకటించుకోవాలన్నారు.రీసర్వే పూర్తికాని రెవెన్యూ గ్రామాలలో ముందస్తుగా సదస్సులు నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందించామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి రెవెన్యూ శాఖ మంత్రి, సీసీఎల్ఏ ప్రిన్సిపల్ సెక్రెటరీ దృష్టికి తీసుకువెళ్లారు. బాపట్ల జిల్లాలో 277 రెవెన్యూ గ్రామాలు ఉండగా, 71 గ్రామాలలో రీ సర్వే పూర్తయిందన్నారు. మిగిలిన 26 గ్రామాలలో రీసర్వే జరుగుతోందన్నారు. రీసర్వేపై నిర్వహించిన సభలలో 4,230 అర్జీలు ప్రజల నుంచి వచ్చాయన్నారు. అందులో 1,009 అర్జీలు కేవలం రెవెన్యూకి సంబంధించినవేనన్నారు. వీటిలో 40శాతం అర్జీలను పూర్తిస్థాయిలో పరిష్కరించామన్నారు. మిగిలినవి సర్వేకు సంబంధించిన ఫిర్యాదులేనన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని కలెక్టర్ వివరించారు.ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.



# నగరంలోని 10వ డివిజన్ టీడీపీ ప్రధాన కార్యదర్శి మున్వర్ మృతి

## సంతాపం వ్యక్తం చేసిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

## మున్వర్ కుటుంబాన్ని పరామర్శించిన గంగారామ్, అశోక్, ఇతర నాయకులు



**అనంతపురం డిసెంబర్ 04 నవభూమి** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని 10వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మున్వర్ అనారోగ్యంతో మృతి చెందారు. పదేళ్ల పాటు ప్రధాన కార్యదర్శి టీడీపీకి విశేష సేవలందించిన మున్వర్ మృతితో పార్టీలో విషాదం నెలకొంది. మున్వర్ మృతిపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సంతాపం వ్యక్తం చేశారు. టీడీపీ రాష్ట్ర నాయకుడు గంగారామ్ తో పాటు పార్టీ నాయకులు అశోక్, పద్మశాలి ఫెడరేషన్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, మాజీ కార్పొరేటర్లు గుర్రం నాగభూషణం, పావురాల శేఖర్, ఇతర నాయకులు మున్వర్ పార్థిదేహాన్ని సందర్శించి నివాళలర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే దగ్గుపాటి తరుపున 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ మున్వర్ కుటుంబానికి ఎమ్మెల్యే దగ్గుపాటి అండగా ఉంటారన్నారు. మున్వర్ పార్టీకి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమన్నారు..

# ఉద్యాన పంటల సాగుతో అధిక లాభాలు

**అద్దంకి, డిసెంబర్ 4 (నవభూమి)** అద్దంకి మండలంలోని నాగులపాడు, వేలమూరిపాడు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారిణి దీప్తి పాల్గొని ఉద్యాన పంటల సాగు గురించి రైతులకు అవగాహన కలిగించారు. కూరగాయలు సాగు చేసిన రైతులకు ఎకరాకు 8 వేలు, పోలు సాగుచేసిన రైతులకు 6,200 ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ఉద్యాన పంటల సాగుతో అధిక లాభాలు పొందవచ్చు అని పేర్కొన్నారు. అనంతరం ఏవో వెంకటకృష్ణ మాట్లాడుతూ వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పంట భూములలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి రైతు పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా చేయించుకోవాలని వెంకటకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు అనూష, తదితరులు పాల్గొన్నారు.

